ఈ పథకంలో యిమిడి వున్న వ్యయ ప్రయాసలు గురించి ప్రభుత్వం భయపడుతూన్నదనీ, అయినప్పటికీ యీ విషయంలో ఒక నత్వరనిర్ణయం చేయవలసి వున్నదనీ కె. వి. రంగారెడ్డి హాస్టలు. భవనం ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రి అన్నారు.

ఈ హాస్టలు భవన నిర్మాణంలో ప్రభుత్వ సహాయం కోరుతూ హాస్టలు నిర్వాహక సంఘం చేసిన విజ్ఞప్తి గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి, యిటువంటి బృహత్తర కార్యాలకు జీవితం అంకితం చేసిన కార్యకర్తలు తాము స్వశక్తిపై ఆధారపడటం అలవాటు చేసుకోవాలని అన్నారు.

ఇటువంటి స్వచ్ఛంద సేవాసంస్థలు సమర్థవంతంగా పని చేయటం సమాజ చరిత్రలో అతి ముఖ్యమనీ చెబుతూ, యిటువంటి భవన నిర్మాణాలకు ప్రజల వద్ద నుండి చందాలు పోగు చేయటం మంచిదని ముఖ్యమంత్రి సలహా యిచ్చారు.

అంతకు ముందు మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, ఆయన జీవితం పోరాటాలతోనే గడిచి పోయిందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ కె. వి. రంగారెడ్డి అతి సామాన్యంగా జీవితం ప్రారంభించి ఎన్నో ఉన్నత పదవులను అలంకరించారని ఆయన అన్నారు.

రంగారెడ్డి స్త్రీల హాస్టలు సంఘం అధ్యక్షురాలు శ్రీమతి రాజేశ్వరాదేవి అంతకు ముందు ముఖ్యమంత్రికి రేడియో సమాచార మంత్రి శ్రీమతి యిందిరాగాంధికి స్వాగతం చెప్పారు. ఈ భవన నిర్మాణం గురించి కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారెడ్డి వివేదిక చదివారు. ఆర్. బి. వి. ఆర్. కళాశాలప్రధాన అధ్యాపకురాలు కుమారి ఇందిర వందన సమర్పణ చేశారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు శ్రీ రంగారెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించమని ముఖ్యమంత్రిని కోరారు.

ఇండోచైనా సమస్యలపై అంతర్జాతీయ మహాసభ

లావోస్ ప్రధాని ఫౌమా సూచన

వియన్‌తియేన్, జులై 29 : ఇండోచైనా సమస్యలపై 1954 లో జరిగిన జెనీవా మహాసభవంటి అంతర్జాతీయ సమావేశాన్ని తిరిగి ఏర్పాటుచేయాలని లావోస్ ప్రధాని పౌవన్నఫౌమా నిన్న ఇక్కడ ప్రకటించారు. న్యూఢిల్లీ నుంచి ఇక్కడికి తిరిగి వచ్చినపిమ్మటఆయనపై విధంగా ప్రకటించారు.

వియత్నాం సంక్షోభం, కాంబోడియా సరిహద్దులవంటి సమస్యలపై వేర్వేరు మహాసభల ఏర్పాటు సాధ్యపడదనీ, ఒకే మహాసభ ఇండో—చైనా వ్యవహారాలన్నిటిని చర్చించాలని ఆయన అన్నారు. తన సూచనలద్వారా పరిష్కారం సాధ్యపడగలదని ఆయన అన్నారు అన్నారు.

గుత్తగా ధాన్య సేకరణ

మైసూరు విముఖత్వం

బెంగుళూరు, జూలై 28: గుత్తగా ఆహార ధాన్యాల సేకరణకు మైసూరు ప్రభుత్వం సమ్మతించలేదని ఆహారమంత్రి శ్రీ బి. డి. జెట్టి నేడిచ్చులప్పట్టం చేశారు. అయితే ఈ సమస్య ఇంకా అఖిల భారత స్థాయిలో చర్చనీయాంశంగా వుందన్నారు. గుత్తగా ఆహారధాన్యాల సేకరణకు అంగీకరించినప్పుడు ఆహారధాన్యాల పంపిణీ బాధ్యతలు కూడ ప్రభుత్వం స్వీకరించవలసివస్తుందని వివరించారు.

మైసూరు హోటలు యజమానుల సంఘంవారి అభ్యర్థనలకు ఆహారమంత్రి శ్రీ జెట్టి సమాధానం చెబుతూ ఆహారవిధానాన్ని రూపొందించడానికి నియమించిన ముఖ్యమంత్రుల ఉపసంఘం జూలై 31, ఆగస్టు 1 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశమై కొన్ని నిర్ణయాలు చేసి, వాటిని రాష్ట్రాలకు పంపుతుందని అప్పుడుకాని అఖిలభారత స్థాయిలో ఆహారవిధానం సంగతి తెలియదని రాష్ట్రాలు అనుసరించే విధానాలలో మార్పులు అప్పుడు ఆలోచనలోనికి రాగలవని కూడా శ్రీ జెట్టి అన్నారు.

S. R. M. T.
శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు
ప్రయివేట్ లిమిటెడ్, కాకినాడ.
ఫోన్ : 233, 329, 60, 297 * పోస్టుబాక్స్: 42 * గ్రామ్స్: GREER
రెగ్యులర్ పార్సిలు లారీ సర్వీసు
హైదరాబాద్ (ఆంధ్ర) నుండి కటక్ (ఒరిస్సా) వరకు



ముక్కోటి ఆంధ్రప్రజల ఆదరాభిమానములను సంపాదించి — అప్రతిహత ప్రజల ప్రశంసల నందుకొని— సామాన్యులను సకాలములో, కడు జాగరూకతతో, అత్యంత నిపుణులగు పనివాండ్రచే అందజేయబడుచున్న ఆంధ్రుల అభిమాన సంస్థ.

—: మా ఆఫీసులు :—

1. సదరన్ రోడ్‌వేస్ ప్రయివేట్ లిమిటెడ్ (T. V. S.) మదురై.
2. మహాలక్ష్మి ట్రాన్స్‌పోర్టు ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి.
3. బరోడా గూడ్సు ట్రాన్స్‌పోర్టు సర్వీసు, బరోడా.
4. సౌత్ ఈస్ట్రన్ కేరియర్సు, కలకత్తా.

Connections with:- సదరన్ రోడ్‌వేస్ ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి.
(Prabhat –Kakinada)

కుత్తీని గురించి

కుత్తీ....ఉక్కు పట్టణానికి ఇరుగూ-పొరుగూ కుత్తీ పట్టణం. సగర్వంగా చెప్పుకోగల సంప్రదాయానికీ, ఆచారానికీ యీ పట్టణం ఒక సంకేతం. సరిగ్గా 1870లో కుత్తీ పట్టణంలో ఛాలిసారిగా దుక్క ఇనుము తయారయింది. అన్ని ఆధునిక రీతుల ద్వారా! 1958 లో ఉత్పత్తులన్నీ తారస్థాయిని అందుకోవటం వలన బర్న్‌పూర్‌లో కొన్ని ఇనుము కొలుములు మూతపడ్డాయి. ఈ మార్పు కుత్తీలో ఎలాంటి చైతన్యాన్ని తీసుకరాలేదు. ఇక్కడ వుండే ఇనుము, ఉక్కు కర్మాగారాలు తూర్పు ఖండంలోనే పెద్దవానిలో ఒకభాగంగా చెలామణీ అవుతూ వున్నాయి. ఇతర ఫౌండ్రీలకు కూడా ఇది అగ్రతాంబూలమే. ఇండియాలో తయారు కాగల దుక్క ఇనుము మొత్తంలో 20 శాతానికి పైగా కుత్తీయే తయారు చేస్తున్నది.

ప్రణాళికాయుతమైన ప్రగతిని వూపుగా తీసికొంటూ కుత్తీ నిర్విఘ్నంగా సాగిపోతున్నది. బర్న్‌పూర్ లోను, ఇతర ఉక్కు కర్మాగారాలకునూ, ఇండియాలోని రైల్వేలకునూ, చక్కెర, రసాయన పదార్థాల పరిశ్రమలకూ, అన్ని రకాలుగా తోడ్పడుతూ వున్నది కుత్తీ కర్మాగారం. ప్రాజెక్టులకు కావలసిన పరికరాలన్నీ కుత్తీనుంచే వెళతాయి.

అంతేకాదు, భవిష్యత్తులో ఇంకా ఎన్నో సాధించగలనని కుత్తీ ఆశాభావం....!

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ శు॥ విదియ : 1965 సం. జూలై 30 శుక్రవారం శుక్ల॥ విదియ : వ. 12—23 ; మఘ : రా. 10—42; వర్జ్యం : వ. 11—32 మొదలు 1—1 వరకు.

1965 సం, జూలై 31 శనివారం శని॥ తదియ : ఉ. 9—56 ; పు బృ : రా. 9—12 ; వర్జ్యం : ఉ 6—12 మొదలు 7—42 వరకు. దు: 4—6 మొదలు 5—37 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవరి యుపకారము తన మనంబునకగు దా
రొరులు వని పేయకునికి
నరయంబము పరమ ధర్మవథములెక్కెన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ శు॥ విదియ
శుక్రవారం

ఋణ సేకరణ

—:o:—

రాష్ట్రంలో అభివృద్ధి పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కొద్ది వారాల్లో 9 కోట్ల రూపాయల ఋణాన్ని సేకరించబోతున్నట్లు ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మొన్న శాసన సభలో వెల్లడి చేశారు. ముందు రు. 12 కోట్లదాకా ప్రజల వద్ద నుండి ఋణాన్ని సేకరించాలని అనుకున్నారు గాని, ఎందుచేతనో అందులో 3 కోట్లు తగ్గించి, ఇప్పుడు రు.9కోట్లే తీసుకోంటామంటున్నారు.

ఈ ఋణాన్ని ప్రభుత్వం ~~చేయవలసి రావడానికి~~ ముఖ్య కారణం ~~గుర్తించిన~~ ప్రణాళిక చివరి సంవత్సరం అందనాలు పెరగడం అనిపిస్తుంది. ఆదిలో 1965-66 లో రు. 81 కోట్ల 15 లక్షలు మాత్రమే ప్రణాళికా కార్యక్రమాల క్రింద ఖర్చు పెట్టాలనుకున్నారు. ఇప్పుడు 100 కోట్ల రూపాయల చిల్లర ఖర్చు పెట్టాలనుకుంటున్నారు. ఆర్థిక మంత్రి ఈ 19 కోట్ల పైచిలుకు అదనపు ఖర్చు యొక్క వివరాలను ఫిబ్రవరిలో తమ బడ్జెట్ ప్రసంగంలో ఇచ్చారు.

నాగార్జున సాగర్; నాగార్జున సాగర్ ప్రాంతం అభివృద్ధి; తుంగభద్ర ఎగువ కాలువ, శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టు, ఎగువ సీలేరు థర్మల్ పథకం, కొత్తగూడెం థర్మల్ పథకం వీటి మీద కేటాయింపులకు ఈ రు. 19 కోట్ల చిల్లర మొత్తం వినియోగం కానున్నట్లు అప్పుడు ఆయన పేర్కొన్నారు.

ఈ హెచ్చుఖర్చు ఈ కార్యక్రమాలపై ఏని వేగం తీవ్రం కావడం కోసం అవసరం అవుతున్నది. ఈ పనులు త్వరితగతిని కొనసాగవలసిన అవశ్యకతను ప్రణాళికా సంఘం, కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించాయి. అయితే ఇందుకు అవసరమైన మొత్తాలను ప్రణాళికా సంఘం, కేంద్ర ప్రభుత్వం సమకూర్చవలసి వుంటుందని బడ్జెట్ ప్రతిపాదన సందర్భంలో శ్రీ చెన్నారెడ్డి తెలియజేశారు.

అయితే రాష్ట్రం కూడా ప్రణాళిక తోలూకు ఖర్చులో హెచ్చిన మొత్తాన్ని, లేక ప్రణాళిక కార్యక్రమాల నిర్వహణకు కావలసిన మొత్తాన్ని సమకూర్చుకోవలసి వుంటుంది. ఇందుకు పన్ను విధించడం, కేంద్రం దగ్గర, ప్రజల దగ్గర ఋణాలు చెయ్యడం మొదలైన పద్ధతులు అవలంబించబడుతున్నాయి ఇట్లా కాకుండా పన్ను రూపేణాగాక తదితరమైన ఆదాయ మార్గాలు నాన్ టాక్స్ రెవిన్యూ) ప్రభుత్వానికి కొన్ని వున్నాయి ఇప్పుడు ఈ పరిస్థితిలో ఆదాయాన్ని కూడా ఇప్పటికంటే పెంచుకోగల మార్గాలను అన్వేషించుకోగలిగితే అందువల్ల కూడా కొంత కలసి వస్తుంది.

ఇప్పుడు ప్రభుత్వం జారీ చేసే ఋణాన్ని జయప్రదం చేయవలసిందిగా రాష్ట్ర ఆర్థిక మంత్రి షెడ్యూల్డ్ బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు. ఆ బ్యాంకులు ఈ విషయంలో ఎంత మాత్రమూ వెనక్కు తీయవని వేరుగా చెప్పనవసరం లేదు. రాష్ట్రం ఆదాయం ఏయేటి కాయేడు పెరుగుతున్నది. ప్రణాళికా కార్యక్రమాల నిర్వహణంలో గూడా ఆంధ్రప్రదేశ్ మందంగా పని చేస్తున్నట్లు చెప్పడానికి లేదు. పన్నులు విధించి ఆదాయాన్ని పెంచుకోవడంలో కూడా లోపం జరగడం లేదు. అందువల్ల ఈ ఋణం జారీఅయిన వెంటనే జయప్రదం అవుతుందని విశ్వసించవచ్చు.

ప్రభుత్వం ఇట్లా ఋణాల కోసం ఎక్కువగా బ్యాంకులు మొదలైన వాటి మీద ఆధారపడటం కన్నా, ప్రజలమీద ఆధారపడటానికి ప్రయత్నిస్తే అది కూడా ఒక పద్ధతిగా వుంటుంది.

ఇటీవలనే ఈ విషయంలో జాతీయ ఆర్థిక ప్రయోగ పరిషత్ వారు కొన్ని సూచనలు చేశారు. ఋణాలకు నరనమైన పద్ధతి నేల్లు నిర్ణయించి, నాతి దీర్ఘవ్యవధిలో తీర్చే పద్ధతి పెట్టుకొంటే, ఆర్థిక సంస్థలు, బ్యాంకులు మొదలైనవేగాక ప్రజలు కూడా ముందుకు వచ్చి ఋణాలను అధికంగా ఇవ్వగలరని ఆ పరిషత్తు వారు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఋణాలు జారీ చేసే సందర్భంలో ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తే నాలుగవ ప్రణాళిక నాటికి ఋణ సేకరణ పద్ధతికి క్రొత్త మార్గం కొంత నలిగి, గాడిలో పడగలసావకాశం ఏర్పడుతుంది.

—:o:—

శ్రీమతి ఇందిరాగాంధికి ముఖ్యమంత్రి ఆహ్వానం

రాష్ట్రంలో పర్యటనకు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29: రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించవలసిందిగ ముఖ్య మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సమాచార శాఖామంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధిని ఆహ్వానించారు. కె. వి. రంగారెడ్డి మహిళల వసతిగృహం ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి నిన్న ఉదయం ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి ప్రస్తుతం జరుపుతున్న రెండు రోజుల హైదరాబాదు పర్యటన మార్గ మధ్యంగా జరిగినటువంటిదన్నారు. తన ఆహ్వానాన్ని ఆమోదించిన గ్రామీణ ప్రజలకు సందేశం అందజేసే అవకాశం యివ్వవలసిందని శ్రీమతి ఇందిరా గాంధిని ముఖ్యమంత్రి కోరారు.

శ్రీమతి ఇందిరాగాంధి మధుర స్మృతులు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29: "నా తల్లి దండ్రులను ఉత్తేజపరచడానికి ప్రయత్నించిన అమూల్యమైన ఘటనలే నా జీవిత మధుర స్మృతులు" అని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ అభిప్రాయించారు. కె. వి. రంగారెడ్డి మహిళల వసతిగృహ ప్రారంభోత్సవంలో ఆమె మాట్లాడుతూ మీ జీవితంలో మధుర స్మృతికి వచ్చే ఘట్టాలు ఏమిటని అనేక మంది అడుగుతూ ఉంటారనడానికి ఇది సమాధానమని చెప్పారు. తల్లిదండ్రులను ఉత్తేజపరచడం ఆనందకరమైన పని అని శ్రీమతి ఇందిరా గాంధి అంగీకరించారు.

ప్రధాని శ్రీ శాస్త్రితో యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో

భారత్-యుగోస్లావ్ సంబంధాలు

భారత—యుగోస్లావియాలమధ్య పత్రం బంధాల కథ ఇప్పటికి ఎప్పుడో 11 సంవత్సరాల క్రిందట ప్రారంభమైంది. ఆ పదకొండు సంవత్సరాల క్రిందట అనగా 1954 డిశంబరు 16 న మొదటిసారిగా యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో భారత్‌కు వచ్చారు. భారత్‌లో 1955 జనవరి 3 దాకా పర్యటించారు. తిరిగి అదే సంవత్సరం అనగా 1955 జనవరి 21 మొదలు 25 దాకా తిరిగి ఆయన భారత్‌ను సందర్శించారు. ఇందులో మొదటి పాలిపర్యటనప్పుడు, అనగా 1954 డిశంబరులో వచ్చినప్పుడు అప్పటి భారత ప్రధాని శ్రీ నెహ్రూ, అధ్యక్షుడు శ్రీ టిటోలు ఒక సమిష్టి ప్రకటన చేశారు. ఆ సమిష్టి ప్రకటన 1954 డిశంబరు 22 న జారీ చేయబడింది. అది చరిత్ర ప్రసిద్ధమైన ప్రకటన. అందులో శాంతియుత సహజీవనం, పరస్పరం స్వాతంత్ర్యస్వేచ్ఛా ప్రాదేశిక మర్యాదలను గుర్తించడం, దురాక్రమణ విరమణ, ఒకరి వ్యవహారాలలో ఒకరు జోక్యం చేసుకోకుండా ఉండడం అనే ప్రధాన సిద్ధాంతాలు ప్రతిపాదించబడినాయి. ఆ ప్రకటనలో విబంధ విధాన ప్రాశస్త్యం కూడా ఉగ్గడించబడింది.. ఆపిలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభ జరిగినప్పుడు శ్రీ టిటో ఆ మహాసభలో ఉపన్యసించారు. భారతదేశాన్ని గురించి తనకు కల్గిన అభిప్రాయాలను వివరించారు. భారతదేశం అప్పటికి సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు. అప్పుడు ఆయన ఇట్లా అన్నారు :

"చరిత్రగలికి గురియై వెనుకబడివున్న దేశాలు కొన్ని ఉన్నాయి. ఆ దేశాలకు సంబంధించి కొన్ని ముఖ్య విషయాలు చెప్పతగినవి ఉన్నాయి. ఈ రాజ్యాలకు వెనకబడివుండటం అన్నది ప్రారబ్ధమై సంక్రమించింది. ఇది నా అనుభవమంటి చెబుతున్నాను. మా దేశం కూడా ఇటువంటి వెనుకబడివున్న దేశాలలో ఒక్కటే, అయితే అతి విశిష్టమైన ఉత్సాహంతో మేము మా దేశంలో పునర్నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించుకున్నాము. ఇటువంటి కృషి నిర్వక్రంగా సాగాలంటే ప్రజలలో ఐక్యమత్యం అవసరం. యుద్ధానికి ముందు యుగోస్లావియా భిన్నా భిన్నమైన దేశంగా ఉండేది. ప్రజలు కూడా విభక్తులయి ఉండేవాళ్లు. కాని మా దేశం విముక్తికోసం సాగిన పోరాటంలో దేశ ప్రజలలో ఐకమత్యాన్ని సాధించగల్గాము. ఆ ఐకమత్యంతో దేశంయొక్క పునర్నిర్మాణం సమగ్రంగా కొనసాగింది. మీ దేశానికి కూడా ఇది అనువర్తిస్తుంది."

ఇట్లా ఈ రెండు దేశాల మధ్యను ప్రారంభమైన స్నేహసంబంధాలు దినదిన ప్రవర్ధమానం అవుతూ వచ్చాయి. బర్మా రాజకీయాలకు సంబంధించి మార్షల్ టిటో చదివింపుమీద మనకు గురి యేర్పడిపోయింది. 1955 జూన్, జూలైలలో ప్రధాని శ్రీ నెహ్రూ యుగోస్లావియాలో అధికార పర్యటన సాగించారు. ఆ సందర్భంలో వెలువడినసమిష్టి ప్రకటనలో ఉభయదేశాల సిద్ధాంతాలలో, ఆశయాలలో, లక్ష్యాలలో ఏకవాక్యత విద్యమానం అయింది. ఆ తర్వాత 1956 లో కూడా ఒకసారి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ యుగోస్లావియాకు వెళ్లారు. అయితే ఈ వెళ్లడం స్వంతపనిమీద అయినా ఆయన అప్పుడు శ్రీ టిటోతో మంతనాలు సాగించారు. ఈయోగా మార్షల్ టిటో ఒకసారి భారత్‌కు వచ్చారు. తరి 1959 జనవరిలో, ఆ సందర్భంలోనే ఆయన హైదరాబాద్‌కు కూడా వచ్చివున్నారు. తర్వాత ఈ ఇద్దరు నాయకులు 1960 సెప్టెంబరులో బెల్గ్రేడ్‌లో అక్యరాజ్యసమితిలో కలుసుకున్నారు. ఆ సంవత్సరం దాదాపు అన్ని దేశాల అధినేతలు సమితిసమావేశాలకు హాజరైనారు. ఆ తర్వాత 1961 సెప్టెంబరులో బెల్గ్రేడ్ సమావేశం జరిగింది. అదే విబంధ దేశాల తొలి సమావేశం.

పోతే ప్రధాని శాస్త్రికి, అధ్యక్షుడు టిటోకు ప్రథమ పరిచయం 1955 లోనే అని చెప్పాలి. అప్పుడు శ్రీ శాస్త్రి భారత ప్రధానిగాను. కాని శ్రీ టిటోను శ్రీ శాస్త్రి అప్పటినుంచి ఎరుగున్నారు. అయితే వారు అధికారహోదాలో సమావేశంకావడం అన్నది, శ్రీ శాస్త్రి ప్రధాని అయిన తర్వాత 1964 అక్టోబరులో కెయిరోలో విబంధ దేశాల సమావేశంలోనే జరిగినప్పుడు తటస్థపడింది. ఇప్పుడు తిరిగి ఈ ఇద్దరు నాయకులు బెల్గ్రేడ్‌లో అధికార స్థాయిలో కలుసుకుంటున్నారు. మంతనాలు జరుపుతున్నారు.

ఇట్లా రాజకీయంగానేగాక, వ్యాపార ఆర్థిక రంగంలోను కూడా ఈ ఉభయ దేశాల మధ్యను సన్నిహితమైన సంబంధాలు ఏర్పడి ఉన్నాయి. 1955—56 లో ఈ రెండు దేశాల మధ్యను జరిగిన వ్యాపారం 53 లక్షల రూపాయలకు మించిలేదు. 1963—64 నాటికి ఈ వ్యాపారం 1940 లక్షల రూపాయలు దాకా పెరిగింది. ఈ క్రింది అంశాల వలన ఈ వ్యాపార ప్రగతి ఎట్లా కొనసాగింది విశదం కాగలదు.

1	2	3
సంవత్సరం	యుగోస్లావియానుంచి దిగుమతులు	యుగోస్లావియాకు ఎగుమతులు
1955—56	రు. 29 లక్షలు	రు. 24 లక్షలు
1960—61	రు. 444 లక్షలు	రు. 333 లక్షలు
1964	రు. 1054 లక్షలు	రు. 947 లక్షలు

ఈ వ్యాపారంలోవున్న విచిత్రమేమంటే యుగోస్లావియా భారత్‌లో మామూలు సరుకులనేగాక, పారిశ్రామిక వస్తువులను గూడా బేరం చేస్తున్నది. అదేవిధంగా మనకు అత్యవసరమైన ఇంజనీరింగ్ సరుకులను ఎగుమతి చేస్తున్నది.

అర్థికరంగం సంగతి చూస్తే, యుగోస్లావియా భారత్‌కు అనేక విధాలుగా సహాయం చేస్తున్నది. భారతదేశం అభివృద్ధికి ఎంతగానో, తన ఓపినంతలో తోడ్పడుతున్నది. 1960 లో ఈ రెండు దేశాల మధ్య ఆర్థిక పరమైన ఒప్పందం కుదిరింది. దని ప్రకారం యుగోస్లావియా మనకు 1905 లక్షల రూపాయల పరపతిని సమకూర్చింది. మన ప్రాజెక్టులకు అవసరమైన సామగ్రులను ఈ పరపతితో మనం సంపాదించుకోగల్గాము. ఇందులోవున్న ఇంకో విశేషం ఏమిటంటే, ఈ సహాయం మనకు పెట్టుబడి పరిశ్రమలను, అనగా ప్రధానమైన పరిశ్రమలను, అభివృద్ధికి అవసరమైన వస్తువులను కూడా ఉత్పత్తి చేసే పరిశ్రమలను నెలకొల్పుకోడానికి వీలుకల్పించింది. ఈ క్రింద ఇచ్చిన జాబితాను చూస్తే, ఈ సహాయం యొక్క ఔచిత్యం అర్థం అవుతుంది.

యుగోస్లావ్ సంస్థ మనదేశంలో షోడూర్‌లో (కేరళ) జలవిద్యుత్ ప్రాజెక్టు పశ్చిమబెంగాల్‌లో జర్డకాలో జలవిద్యుత్ ప్రాజెక్టుకు, మద్రాసు రాష్ట్రంలో పెరియార్ జలవిద్యుత్ ప్రాజెక్టుకు, యు. పి. లో యమునా జల విద్యుత్ ప్రాజెక్టులకు, బీహార్‌లో బరౌనీ థర్మల్ విద్యుత్‌కేంద్రం నిర్మాణానికి, గుజరాత్‌లో కాండ్లా థర్మల్ విద్యుత్‌కేంద్రానికి, మద్రాసు రాష్ట్రంలో పెరాంబికులం జలవిద్యుత్ ప్రాజెక్టు స్థాపనకు, కాశ్మీర్‌లో కాలకోట్ థర్మల్ విద్యుత్‌కేంద్రం నిర్మాణానికి, చిరవంజిలో సిమెంటు కర్మాగారం నిర్మాణానికి ఈ విధంగా దాదాపు 23 ప్రాజెక్టులకు యు.గొస్లావియా సహాయం ఉపయోగపడుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో రామగుండం ఆవిరిశక్తి కేంద్రానికి యుగొస్లావియా స్టీమ్ బాయిలర్‌ను సమకూర్చింది.

ఇందులో చాలా ప్రాజెక్టు పూర్తి అయ్యాయి. కొన్ని త్వరలో పూర్తి కానున్నాయి. ఇట్లా యుగొస్లావియా, యుగొస్లావియా సంస్థలు మనకు సమకూరుస్తున్న సహాయం క్రమక్రమాభివృద్ధి చెందుతూ, భారతదేశంలో ఎట్లా లేదన్నా 3500 లక్షల రూపాయల విలువ చేసే యుగొస్లావియా పెట్టుబడులు ప్రవేశించడానికి ఆస్కారం ఏర్పడింది.

యుగొస్లావియా ఇస్తున్న సహాయంతో ఆంధ్రప్రదేశ్‌లో ఒక సిమెంటు కర్మాగారం కూడా ఏర్పడనున్నది. ఇప్పుడు రాజస్థాన్‌లో ఉక్కు ఇనుము కర్మాగారం నిర్మాణానికిగాను యుగొస్లావియాతో మంతనాలు నడుస్తున్నాయి.

ఇంకా యుగొస్లావియా మనకు అనేక విధాలుగా సహాయం చేయడానికి ముందుకు వస్తున్నది. ఇప్పుడు ఆ సహాయం వ్యవహారాన్ని గూర్చి మంతనాలు నడుస్తున్నాయి. భారతదేశంలో ట్రాక్టర్లు, విద్యుత్ పరికరాలు, వాటర్‌మోటర్లు, రోడ్డు రోలర్లు, బాల్‌బేరింగులు, క్రేసులు, నౌకలకు పనికి వచ్చే సామగ్రులు, పిండిమరలు, యంత్ర పరికరాలు మొదలైన సామగ్రులను మనం యుగొస్లావియా సమకూర్చే సహాయంతో ఉత్పత్తి చేసుకోవగలందులకు వీలుగా ఇప్పుడు ఈ సహాయంపై మంతనాలు కొనసాగుతున్నాయి.

యు.గొస్లావియా, భారతదేశాల మధ్య ఆర్థిక అభివృద్ధి వ్యవహారానికి సంబంధించి ఇంకో విధమైన అనుబంధం కూడా ఏర్పడింది. అది ఇది. ఈ ఉభయ దేశాలు తమకు అవసరమైన అనేకమైన భారీయంత్ర పరికరాలు అక్కడ ఇక్కడ కూడా తయారు చేసుకొని, వాటిని కూర్చుకొని యంత్రాలుగా అమర్చుకోడానికి సమగ్ర వస్తువులు కుదుర్చుకోడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సాంస్కృతిక రంగంలో యీ ఉభయ దేశాలకు మధ్య 1960 మార్చిలో ఒక ఒప్పందం కుదిరింది. ఈ రెండు దేశాల మధ్యను విజ్ఞానశాస్త్ర రంగంలో, విద్యారంగంలో, ఇంకా ఇతర సాంస్కృతిక రంగాలలో దృఢమైన సంబంధాలు నెలకొనగలందులకు వీలుగా ఈ ఒప్పందం వుంది. అయితే ఇది యథార్థమై అమలులోకి 1965 జూలైలో వచ్చింది. భారత విద్యామంత్రి యుగొస్లావియా సందర్శించినప్పుడు ఇందుకు సంబంధించిన తొలి కార్యక్రమం రూపొందించబడింది. ఉభయ దేశాల చేతను ఆమోదించబడింది.

—ఒక రచయిత.

పశ్చిమ గోదావరిలో అక్కుళ్లుబియ్యం కొరత

కిల్తీబియ్యంతో వినియోగదార్ల అవస్థ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 29:

పశ్చిమగోదావరి నుంచి ఇంతవరకు ఒకటిన్నర లక్షల టన్నుల పచ్చి బియ్యం, ఉప్పుడు బియ్యం ఎగుమతి అయినవి జిల్లాకు కేటాయించిన ఎగుమతి లక్ష్యం దాదాపు పూర్తి అయినట్లు తెలుస్తున్నది. అయితే ఈ ఎగుమతులవల్ల జిల్లాలో వినియోగదారులకు బియ్యంకొరత ఏర్పడి యిబ్బందులకు లోనవుతున్నారు.

పాత్రా పంట అక్కుళ్లు, సన్న కృష్ణ కాటుకులు బియ్యం కొరతగా వున్నట్లు ఇక్కడకు అందిన సమాచారంద్వారా తెలుస్తున్నది. జిల్లాలోని వినియోగదారులకు విడుదలచేసిన బియ్యం నాణ్యాన్ని లజమాయిషీ చేయడంలో ప్రభుత్వం విఫలమయినందున జిల్లాలో దాళ్వా పంట గరికె సన్నం, బంగారు తీగలు బియ్యం కూడా తినవలసి వస్తున్నది. ఈ పరిస్థితి మూలంగా బియ్యంలో కల్తీ ఎక్కువైనది. అక్కుళ్లు బియ్యంలో చౌకరకమైన గరికె సన్నం, ఆకు సన్నం బియ్యాన్ని కలుపుతున్నారు. దాళ్వాపంట గరికె ధాన్యం కూడా జిల్లాలో ఎక్కువ ధరకు విక్రయించ బడుతున్నది.

ఈ పరిస్థితి రేషన్ షాపుల్లో ఆగస్టులో ఎగుమతులను ప్రభుత్వం 12 వేల టన్నులకు పరిమితం చేసింది.

పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఎగుమతి చేసేందుకు నిర్ణయించిన 30 వేల టన్నుల పచ్చిబియ్యం ఉప్పుడు బియ్యంలలో అపార వాణిజ్యసంస్థ ఈ నెల మొదటి పక్షంలోనే సగానికి పైగా ఈ కింది రాష్ట్రాలకు ఎగుమతి చేసినట్లు తెలుస్తున్నది. కేరళ 7751, మైసూర్ 3407, మద్రాసు 1127, మహారాష్ట్ర 897 టన్నులు. విశాఖపట్నం 759 టన్నులు, హైదరాబాద్ 1324 టన్నులు.

అక్కుళ్లు ధాన్యానికి ఈ ఏడాది త్వరగా కొరత ఏర్పడింది. ఈ అక్కుళ్లు ధాన్యం బస్తా 35 రూపాయలకు లభిస్తున్నది. దాళ్వా గరికె సన్నం ధాన్యం బస్తా రు 31 లకు విక్రయించబడుతున్నది.

భీమవరం, నర్సాపురం తాలూకాలలో అక్కుళ్లు ధాన్యం నిల్వలు విశేషంగా వున్నట్లు తెలుస్తున్నది. అయితే ధాన్య సేకరణ కార్యక్రమం మందకొడిగావుంది.

—:o:—

పాథెట్‌లావోకు చైనా సహాయానికి హామీ

పెకింగ్, జూలై 29 : లావోస్‌లో అమెరికన్ సామ్రాజ్యవాదం కొనసాగిస్తున్న అల్లకల్లోలాలను నెలకొల్పడంలో చైనా సహాయం చేయగలదని పాథెట్‌లావో నాయకుడు సోఫానువాంగ్‌కు చైనా ఉపప్రధాని మార్షల్ చెన్‌యీ వాగ్దానం చేశారు.

లావోస్ కమ్యూనిస్టుపార్టీ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని చైనా ఈ వాగ్దానం చేసింది.

ఉస్మానియా బి. ఇ. పరీక్షా ఫలితాలు

ఉస్మానియా బి. ఇ. I/III, II/III (సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్, టెలికమ్యూనికేషన్స్, బి. ఇ. III (పాతవిబంధనలు) పరీక్షలలో ఈ దిగువ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

బి. ఇ. I/III (సివిల్)
5 పరీక్ష పూర్తిచేయడం జరిగింది.
బి. ఇ. I/III (మెకానికల్)
6 13 14 15 18 19 27.
ఈ దిగువ అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు : 38 39 40 41.
బి. ఇ. I/III (ఎలెక్ట్రికల్)
44 61 64 73
ఈ దిగువ అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు : 75 76 77 78 79 80 81.
బి. ఇ. I/III (టెలికమ్యూనికేషన్స్)
90 మరియు 92.
93 పరీక్ష పూర్తిచేశారు.
బి. ఇ. II/III (సివిల్)
94 98 100 101 102 103 104 105 106 108.
బి. ఇ. II/III (మెకానికల్)
109 110 112 113 116 118 119 122.
బి. ఇ. II/III (ఎలెక్ట్రికల్)
125 126 129 134 135.
బి. ఇ. II/III (టెలికమ్యూనికేషన్స్)
138 మరియు 143.
బి. ఇ. III సివిల్ (పాత నిబంధనలు)
ద్వితీయశ్రేణి : 2290.

కామరాజ్‌కు రు41 వేలు నిధి సమర్పణ

కోయంబత్తూరు, జూలై 29—ఇక్కడికి 40 మైళ్ల దూరంలో పున్న కానూరులో జరిగిన ఒక ఉత్సవంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుకు జన్మదిన కానుకగా నీలగిరి జిల్లా పౌరుల తరపున 41063 రూపాయలు మొత్తం బహూకరించబడింది.

శ్రీ కామరాజుకు ఈ మొత్తాన్ని అందజేస్తూ ఆయన దీర్ఘాయుష్మంతుడు కావాలని పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి అక్కమ్మదేవి ఆకాంక్షించారు.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు : జూలై 30—శుక్రవారం తిథి మంచిది, నక్షత్రం మంచిది కాదు. 31— శనివారం—ఉదయం గం. 6.18 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 4.49 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు : జూలై 30—శుక్రవారము—తిథి మంచిది. రాత్రి గం. 7—8 వరకు నక్షత్రం సామాన్యం. (కాలయోగం మంచిదికాదు.) తరువాత మంచిది కాదు (సిద్ధయోగం మంచిది). 31 శనివారం—ఉదయం గం. 6—18 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 4—49 వరకు నక్షత్రం మంచిదికాదు. (అంజయోగం మంచిదికాదు) తరువాతసామాన్యం (ఉత్పాతయోగం మంచిదికాదు).

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించగలను.)

30.7.1965 శుక్రవారం

శక సం 1887 (శ్రావణ మాసం 8)

మేషం

భాగస్వాములతో కలసివేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి. వృత్తిలో సాటివారితో పోటీ పెరిగినా, దానివల్ల మీ కార్యక్రమాలకు భంగం ఏమీ కలగదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అశ్వని నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

వృషభం

ఈ దినం మీరు బరిపే వ్యవహారాలవల్ల వెంటనే విశేష ప్రయోజనం ఉండకపోవచ్చును, గాని ముందుముందు తగిన ఉపయోగాన్ని పొందగలరు. ఉద్యోగంలో అధికారులు మీ అభిప్రాయాలను ఆమోదిస్తారు. పుణ్యకార్యాలు చేస్తారు. రోహిణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలకు ఆశకు క్షణంలో ఆటంకాలు వస్తాయి. సాంఘిక కార్యక్రమాల్లో ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

కర్కాటకం

వ్యాపారంలో మీ కార్యక్రమాలకు ఆటంకాలు వచ్చేటట్లు కన్పిస్తాయిగాని మీరు సమయస్ఫూర్తితో వ్యవహరించడంవలన వాటిని అధిగమించి తగిన అభివృద్ధిని సాధించగలరు. కుటుంబ సంతోషం లభిస్తుంది. అశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

సింహం

నిన్నటికంటే ఈ దినం అనుకూలంగా ఉంటుంది. వృత్తిలో మీకు సమయానికి కొంతమంది మిత్రుల సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో సాటివారిలో గౌరవం లభిస్తుంది. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. మఘా నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

మీ స్వంత వ్యవహారాలు బాగానే ఉన్నా, వృత్తి వ్యాపారాల్లో మీకు ఇంతవరకు సహాయంగా ఉన్నవారికి చికాకులు కలగడంవలన మీకుకూడా ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. హస్త నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వ్యాపారంలో మీ కార్యక్రమాలు చురుకుగా సాగడంవలన ఆదాయం బాగా ఉంటుంది. భాగస్వాములతో కలసివేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగాచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్వాతి నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ అభిప్రాయాలు సరియైనవని ఋజువుకావడంవలన అధికారాయంతోపాటు ఆత్మవిశ్వాసంకూడా లభిస్తుంది. సాంఘిక వ్యవహారాల్లో ప్రముఖపాత్రను నిర్వహించగలరు. శుభమూలంగా వ్యయంజరుగుతుంది. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

ధనుస్సు

ఆదాయంమాట ఎలాగున్నా, వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా సాగిపోవడంవలన ఈ దినం సంతృప్తికరంగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. మూలా నక్షత్ర జాతకులకుమాత్రం అంత అనుకూలంగా ఉండదు.

మకరం

వృత్తి వ్యాపారాల్లో ఆకస్మికంగా ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడతాయి. ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప లేదాభిప్రాయాలు రావచ్చును. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరము.

కుంభం

వ్యాపారంలో కొంతమంది వ్యక్తులు మీకు నష్టం కలిగించడానికి చేసే ప్రయత్నాలు మీకు లాభదాయకంగా పరిణమిస్తాయి. వ్యాపారం భారీయెత్తున చేయడంవలన ఆర్థికంగా ఇబ్బంది కలుగుతుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

మీనం

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసివేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో మాటపట్టింపులు రాగల సూచనలు ఉన్నాయి. దూరప్రయాణాలు వాయిదావేయడం మంచిది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మహేష్

లేఖలు

యూనివర్శిటీ పరీక్షలు మార్కులలో సడలింపు

అయ్యా,

ఉపాధ్యాయవృత్తిలో యుంటూ ప్రవేటుగా పరీక్షలకు రెగ్యులర్ (యస్. యస్. యల్. సి) హాజరగువారికి రెగ్యులర్ విద్యార్థులవలె గాక మార్కులలో కొంతశాతం తగ్గించారు. కాని యూనివర్శిటీ పరీక్షలకు హాజరగునప్పుడు మార్కుల శాతముల

రాష్ట్రంలో ఆహారదుస్థితి అసెంబ్లీలో విమర్శలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 29:

ప్రస్తుతం రాష్ట్రంలోవున్న ఆహారదుస్థితిని గురించి, అధిక ధరలను అరికట్టలేక ప్రభుత్వ చేతకానితనాన్ని గురించి, ప్రజలకు ఆహారధాన్యాలు సరిగా అందకపోవడాన్ని గూర్చి ప్రభుత్వవిధానాన్ని గురించి, నేడు శాసనసభలో తీవ్రమైన విమర్శలు వినవచ్చినవి.

ఆహారధాన్యాల వ్యాపారాన్ని జాతీయం చేయాలని, పెద్ద పట్టణాలలో రేషనింగ్ ప్రవేశపెట్టాలని ప్రతిపాదింపబడిన అనధికార తీర్మానం పై జరిగిన అనుపూర్వచర్చలో పాల్గొన్న చాలా మంది సభ్యులు ఈ విమర్శలు చేశారు.సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి అధ్యక్షతను ఈ చర్చ సాగింది. కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వడ్డా సత్యనారాయణ గారు దేశంలో ఉన్న తీవ్ర ఆహార దుస్థితిని నివారించడానికి గాను ఆహారధాన్యాల వ్యాపారాన్ని జాతీయం చేయాలని రాష్ట్రాలమధ్య ప్రయివేటు వ్యక్తుల వ్యాపారాన్ని అరికట్టి ప్రభుత్వ స్థాయిలోనే జరపాలని, పెద్ద పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్ పెట్టి 500 జనాభాకు ఒక చౌక ధర దుకాణాన్ని పెట్టాలని కోరుతూ అనధికార తీర్మానాన్ని ప్రతిపాదించారు. పారిశ్రామిక ప్రాంతాలలోచౌకధరలకు ఆహారధాన్యాల సప్లయి దుకాణాలు యజమానులు పెట్టాలని గ్రామాలలోను, చిన్న పట్టణాలలోను చౌక ధరల దుకాణాలను పెట్టి రేషనింగ్ పెట్టాలని వ్యవసాయ కూలీకు బంజరు భూములు వ్యవసాయానికి ఇచ్చి ఆహారోత్పత్తిని పెంచడాన్ని ప్రోత్సహించాలని తీర్మానంలో కోరారు.

శ్రీ సత్యనారాయణ తీర్మానంపై మాట్లాడుతూ ప్రభుత్వం మిల్లు యజమానులతోను, పెద్ద రైతులతోను చేరి ప్రజలకు సరిగా ఆహారధాన్యాలను అందజేయలేని స్థితిలో వున్నదని విమర్శించారు. ప్రభుత్వం నెలకొల్పిన ఆహారసంస్థకూడా నూటికి 30 వంతులు మాత్రమే ఆహారధాన్యాలను సేకరించగలుగుతోందని, అక్రమ రవాణాను ప్రభుత్వం అరికట్ట లేకపోయిందని తెలిపారు.

శ్రీ లుకలాపు లక్ష్మణదాసు నిరంకుశముగా వ్యవహరించే రష్యాలోనే ఆహారసమస్య పరిష్కారం గానినాడు ప్రజాస్వామ్యములో కొంత కాలంపాటు పట్టక తప్పదని, 17 ఏండ్లుగా ప్రభుత్వము సాధించిన ఘనకార్యాలను గౌరవించాలని అన్నారు. బెంగాలులో ఆకలితో ముగ్గురు మరణించారని ఒక సభ్యుడు చెప్పగా దేశంలో ఏమైనా అన్యాయాలు జరుగుతూవుంటే అరికట్టమని ప్రభుత్వాన్ని చట్టబద్ధముగా అడుగవచ్చునని శ్రీ లక్ష్మణదాసు చెప్పగా చట్టబద్ధంగా వ్యవహరించిన చోటనే మార్కాపురంలో ప్రజా సమూహంపై కాల్పులు కాల్చారని శ్రీ పూలసుబ్బయ్య అన్నారు. దేశానికి ప్రమాదం వచ్చినప్పుడు ఇప్పుడు హర్తాల్‌లు, బంద్‌లు చేస్తామని చెబుతున్న కమ్యూనిస్టులు ఏమైనారని శ్రీ లక్ష్మణదాసు అడుగగా శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిముఖ్యమంత్రి తీర్మానాన్ని బలపరచమని చెప్పారు. చైనా ప్రమాదాన్ని కమ్యూనిస్టులు ఖండిస్తే ఇప్పుడు ఇంతమంది కారాగారాల్లో వుండవలసిన అవసరం లేదని, అశాంతిని రెచ్చగొట్టడమే వారి పద్ధతి అని శ్రీ లక్ష్మణదాసు అన్నారు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వతంత్ర పార్టీ) ప్రజలను ప్రభుత్వం చావకుండా బ్రతకకుండా అర్ధాకలితో చంపుతోందని తెలిపారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వారు కంట్రోళ్లు, పన్నులు, ద్రవ్య చలామణికి నోట్లు అచ్చువేయడం, లోటు బడ్జెట్ పద్ధతి పెట్టడానికి ఒకరి కొకరు తోడ్పడి ధరలు పెరగడానికి, ఆహార ధాన్యాలు లభించకుండా చేయడానికి తోడ్పడిన వారేనని, ఎవరు ప్రజల గొంతు తొందరగా కోస్తారా అన్నదే చూసుకోవలసిందని అన్నారు. రేషనింగ్ ఇప్పుడు వున్న కష్టాలకు తగిన మందు కాదని, అసలు దేశంలోవున్న కొరత తగ్గించడానికి రైతులకు ప్రోత్సాహం యివ్వాలని చెప్పారు. మొక్క రేషనింగ్ పెట్టినప్పుడు ప్రజలపడ్డ అవస్థలు అందరికీ తెలుసునని, ఆహార ధాన్యాలు దొరకక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, లక్ష్మణదాసు గారు ఎప్పుడు మాట్లాడినా మంత్రిగారి హుందాతనమంతోనే మాట్లాడుతారని, వారు తొందరగా మంత్రిగావాలని దీవిస్తున్నామని శ్రీ రాజగోపాలనాయుడు అన్నారు.

మద్రాసు శేరు బియ్యం రూపాయి, రూపాయిన్నర చొప్పున, గ్రామాలలో రూపాయి పన్నెండణాల చొప్పున అమ్ముతున్నారని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ డి. సీతారామయ్య చెబుతూ ప్రజల అవస్థ పోగొట్టడానికి పట్టబద్ధమైన రేషనింగ్ అవసరమని చెప్పారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరకుమించి వర్తకులు బియ్యం అమ్ముతున్నారని, ధరలను నిలకడ చేస్తామని దొంగమార్కెటు ధరనే వసూలార్కెటు రేటు చేస్తున్నారని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. తప్పుడు ఉద్యోగంపై చర్యలు తీసుకోవడం లేదు. దొంగవ్యాపారులను పట్టుకొనమంటే లెక్కల కోసం చిన్న నక్షత్రాన్ని పట్టుకొంటున్నారు. మన రాష్ట్రంలో గూడ వుత్పత్తి తగ్గిపోతున్నది. బాగా మిగులు తాలూకాలుగా ఉన్న చోటనే బియ్యం సత్యమైన ధరలకు దొరకటంలేదు. ఆహార సంఘాలు గూడా సరిగా పని చేయటం లేదు. ప్రజల బ్రతుకు యమయాతనగా వున్నది. దీనికి మార్గం బ్యాంకులను, ఆహార వ్యాపారాన్ని జాతీయం చేసి రేషనింగు పెట్టాలని శ్రీ వావిలాల సూచించారు.

ఆహార పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నదనీ, కొందరికాలకు విందు వేస్తే వున్న నాలుక పూడినదనే సామెతగా వున్నదని నేషనల్ డెమొక్రాట్ పార్టీకి చెందిన శ్రీ ఎం. రామగోపాలరెడ్డి అన్నారు. ఉన్న ప్రభుత్వ శాఖలు చాలక ఆహార సంస్థ ఒకటి వచ్చిందని, 20 యేండ్ల పాటు మమ్మల్ని ఏంలాగావుండ

విజయవాడ రోడ్డుపైనా కాలిబాటలమీద కూరగాయలు, పండ్లు అమ్మకాన్ని నివారించడానికి పోలీసులు కృషిచేస్తున్నారు. ఏలూరువ్వా లాంటివద్ద కాలిబాటమీదవున్న దుకాణదారులను తొలగిస్తూ దుకాణాలను మాత్రం యథాతథంగా వదలిపెట్టిన దృశ్యం.

ఎస్. జి. ఓ.ల ఆందోళన

(1 వ పేజీ తరువాయి)

చైనీస్ గార్డెన్ వరకు వెళ్ళారు. అక్కడ మహాసభ జరిగింది.

3 లక్షల మంది ఉద్యోగులు సంతకాలు చేసిన విజ్ఞాపన పత్రాన్ని శాసన మండలి సభ్యుడు శ్రీ పి. వి. రాఘవాచారి, మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు సమర్పించారు. విజ్ఞాపన పత్రంలో మూడు కనీస కోర్కెలను పేర్కొన్నారు : (1) మద్రాసుతో సమానంగ 64 అక్టోబరు 1 నుంచి కరువుభత్యం (2) సిటీ అలవెన్సు, (3) వేతన సంఘంలో ఉద్యోగుల ప్రతినిధులకు స్థానాలు.

ఉద్యోగుల విజ్ఞప్తి పత్రాన్ని శాసన సభలో సభాపతి దాఖలు చేయగలరని ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు హామీ యిచ్చారు. ప్రతినిధులు భవిష్యత్ చర్యను గురించి పరిశీలన చేసేందుకు తిరిగి సమావేశం కానున్నారు.

ఆర్థిక మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఎస్. జి. ఓల ప్రతినిధులను పబ్లిక్ గార్డెన్స్‌లో కలుసుకుని, విజ్ఞాపన పత్రాన్ని తమకు యిస్తే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కోరారు. విజ్ఞాపనపత్రాన్ని రేపు అందజేయ గలమని ఎస్. జి. ఓల సంఘం కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు మంత్రితో చెప్పారు.

వియత్నాంలో యుద్ధ విస్తరణకు నాంది

జాన్సన్ నిర్ణయం : మాస్కో హెచ్చరిక

లండన్, జూలై 29: వియత్నాంలో సైన్యాల సంఖ్యను పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చేసిన ప్రకటన వియత్నాంలో యుద్ధాన్ని విస్తరింపచేసే నూతన ఘట్టానికి నాంది, అని మాస్కో రేడియో గత రాత్రి హెచ్చరించింది.

"అధ్యక్షుడు జాన్సన్ ప్రకటించిన నూతన చర్యలు అమెరికాకు యుద్ధంలోకి దింపుతున్నట్లే. వియత్నాంకు మరో 50 వేల సైన్యాన్ని పంపుతున్నట్లు జాన్సన్ ప్రకటించారు. ఆ మాత్రమే కాదు. జాన్సన్ తన ప్రసంగం అంతటా అమెరికా ప్రజలు కొత్త ప్రయత్నాలు త్యాగాలు చేయాలని పదే పదే అన్నారు. అంటే దీని అర్థం మూలబలాలను కూడా ఆయుత్తం చేస్తారని సైనిక వ్యయాన్ని పెంచుతారని, ఈ అన్ని చర్యలు అంతరార్థం అమెరికాను యుద్ధంలోకి దింపడంగానే ఎవరికైనా కన్పిస్తుంది. యుద్ధ విస్తరణ చాలా ప్రమాదకరమైన విషయం. ఆయుధాలను సైనిక శక్తిని అదే పనిగా పెంచుకుంటూ పోతే, త్వరలోనే అది అదుపు తప్పే స్థితికి వస్తాంది. దక్షిణ వియత్నాంలో సైన్యాలను విశేషంగా పెంచుతున్నట్లు ప్రకటించడంతో, జాన్సన్ అత్యంత ప్రమాదకరమైన చర్యకు సిద్ధమవుతున్నారు. అంతేగాక జాన్సన్ ప్రకటనవల్ల, అమెరికా స్థైర్యం శాంతే నన్నమాటలు బూటకమని తేలిపోయింది, అమెరికా వచ్చి దురాక్రమణ దారని ప్రపంచానికి స్పష్టంగాతెలిసిపోయింది" అని మాస్కో రేడియో ప్రకటించింది.

వియత్నాం సమస్యపై నిబంధ రాజ్యాల యత్నం

టిటోతో శ్రీ శాస్త్రి చర్చించే సూచన

బెల్‌గ్రేడ్, జూలై 29: వియత్నాం సంక్షోభం పరిష్కారానికి నిబంధ రాజ్యాలు కొత్త యత్నాన్ని తలపెట్టే అవకాశాలను గురించి యుగోస్లావ్ అధ్యక్షుడు టిటోతో తాను చర్చించనున్నట్లు ప్రధాని శాస్త్రి నిన్న ఇక్కడ వ్యక్తం చేశారు.

ప్రపంచ శాంతిసాధనకు దోహదం చేయడంలో నిబంధరాజ్యాలు ప్రముఖపాత్ర వహించవలసి ఉన్నదని శ్రీ శాస్త్రి నిన్న ఇక్కడికి వచ్చిన వెంటనే విమానాశ్రయంలో స్వాగతం సందర్భంలో అన్నారు.

శ్రీ టిటో తమ స్వాగతోపన్యాసంలో, స్వర్గీయ నెహ్రూ హయాముముంచి కూడా ఉభయ దేశాల మధ్య స్నేహసంబంధాలు నెలకొన్నాయని అన్నారు.

శాస్త్రిపట్ల టిటోఆదరాభిమానాలు

నిన్న ఇక్కడికి శ్రీ శాస్త్రి వచ్చిన సందర్భంలో యుగోస్లావ్ అధ్యక్షుడు టిటో దవుళ్య లాంచనాలనుసైతం త్రోసిపుచ్చి ఎదురేగి అభిమాన పురస్కారంగా తుదరి కంటేముందు కరచాలనం చేశారు.

అపూర్వమైన ఈ ఆదరభావాన్ని ప్రధాని శ్రీ శాస్త్రి తమ ప్రసంగంలో ప్రస్తావించి, "మీ రిక్కడికి యిలా స్వయంగా రావడంలో భారతప్రజలపట్ల మీకుకల అభిమాన సుహృద్భావాలు వ్యక్తమవుతున్నాయి' అని అన్నారు.

టిటో దంపతులు అంతకుముందే విమానాశ్రయానికి వచ్చారు. శ్రీ శాస్త్రి విమానంలోనుంచి దిగి స్వాగతమాలంచనంగా వరచిన ఎర్రతివాచీపై అడుగిడుతుండగా శ్రీ టిటో ఎదురేగి కరచాలనంచేసి "మా దేశానికి మీ యాత్ర సుఖప్రదంగా సాగాలని కాంక్షిస్తున్నాను" అని తెలిపారు.

యుగోస్లావ్ బాలుడు, బాలిక శ్రీ శాస్త్రి దంపతులకు పుష్పగుచ్ఛాలను సమర్పించారు.

చైనా మినహా మిగిలిన అన్నిదేశాల రాయబారులు విమానాశ్రయానికి వచ్చారు.

స్వాగతవేదికవద్దకు శ్రీ శాస్త్రి రాగానే, "మీ దేశంపట్ల మాదేశ ప్రజలకు అపారమైన సానుభూతి ఉన్నందున మీరిక్కడికి వచ్చినందుకు మేము సంతోషిస్తున్నాము" అని టిటో అన్నారు.

ట్రాంచార్జీల పెంపు: కలకత్తాలో తీవ్ర పరిస్థితి

కలకత్తా, జూలై 29: ట్రాముల చార్జీల మార్పుచేయటానికి వ్యతిరేకంగా వామపక్షాల నాయకత్వంలో మూడురోజులనుండి కొనసాగుతున్న ప్రదర్శనలు నిన్న విషమ రూపం దాల్చినాయి. నిన్నరాత్రి జరిగిన కొన్ని సంఘటనలలో పోలీసు జవానులతో సహా 15 మందికి గాయాలు తగిలాయి.

నిన్నరాత్రి నగరంలో 144 వ సెక్షన్ విధిస్తూ పోలీసు కమిషనర్ ఉత్తర్వు జారీ చేశారు. ఈ ఉద్యమం నడుపుతున్న 9 వామపక్ష నాయకులు జూలై 30 వ తేదీన హర్తాల్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కరాచీ, జూలై 29 : కచ్ బాడవలో గస్తీ విషయమై చర్చలు జరిపేందుకు నేడు కచ్ బాడవ సరిహద్దులోని రహీమ్ కే—బజార్‌లో ప్రారంభం కావలసిన భారత పాకిస్తాన్ పోలీసు అధికారుల సమావేశం వర్షాల వల్ల అక్కడ జరగలేదు. అయితే మధ్యాహ్నం భోజన సమయానంతరం రహీమ్—కే—బజార్ సమీపంలోని వింగీ గ్రామంలో ఈ చర్చలు ప్రారంభమైనాయి. వింగీ గ్రామం మెరక ప్రాంతంలో ఉంది.

తాండవ ప్రాజెక్టు నిర్మాణం 4 వ ప్రణాళికలో పూర్తి

శాసనసభలో శ్రీ సుబ్బారెడ్డి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 29:

విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం తాలూకా గుంటవారి కొత్తగూడెం వద్ద తాండవ ప్రాజెక్టు నాలుగవ ప్రణాళిక ప్రారంభంలో పూర్తికాగలదని భావిస్తున్నట్లు రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ పథకం 1964 నవంబరులో లభికారతీర్మాణంజూరయిందని, పనిసాగేందుకు ఏర్పాట్లు జరిగాయని తెల్పారు. 46 లక్షల రూపాయలు వ్యయంకాగల మిగులు కాల్వ (సర్ప్లస్ ఛానల్) పని ప్రోత్సాహకరంగా సాగుతున్నది. తృతీయ ప్రణాళికా కాలంలో ఈ పని చేపట్టారు.

అయితే కేంద్ర జలవిద్యుత్ కమీషన్ వారి ఆమోదం లభించగలదనే ఉద్దేశంతో క్యాంపు భవనాలు, రోడ్లు, మంచినీటి సరఫరా మొదలయిన ప్రాథమిక పనులు 1959లోనే ప్రారంభించి పూర్తి చేశారు. తృతీయ ప్రణాళికలో నీటిపారుదల పథకాలకు వనరులు పరిమితంగా లభ్యమైనందున, ఈ వ్యవధి పరిమితంగా ఉన్నందున తాండవ ప్రాజెక్టు చతుర్థ ప్రణాళిక ప్రారంభ కాలంలో పూర్తి అయ్యే అవకాశం ఉందని మంత్రి వెల్లడించారు.

అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఇంతవరకు పూర్తి అయిన ప్రాథమిక పనులు దెబ్బతినలేదని చెప్పారు. విశాఖపట్నంలో నెలకొల్పనున్న అయిదవ ఉక్కు కర్మాగారానికి ఈ ప్రాజెక్టు మంచి నీరు సంపదవచ్చునా అని శ్రీ వావిలాల ప్రశ్నించగా ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి బదులు చెప్పారు.

కేంద్ర జలవిద్యుత్ కమీషన్ వారిమంచి మంజూరు పొందడానికి అయిదేండ్లు ఎందుకుపట్టిందని మరో సభ్యుడు ప్రశ్నించగా, వెంటనే సభాపతి (శ్రీ బి.వి. సుబ్బారెడ్డి అంతకుముందు హరిజనులకు నివేశన స్థలాల కేటాయింపు గురించి అడిగిన ప్రశ్నను గురించి ప్రస్తావించారు. "హరిజనులకు ఇళ్లస్థలాల విషయమై పదేళ్లుపడితే, దీనికి అయిదేళ్లు పట్టడంలో విశేషమేముంది' అని సభాపతి అన్నారు.

పెండ్లు ప్రోత్సాహకరంగా లేవందున, మెదక్ జిల్లా నారాయణఖేడ్ తాలూకాలోని పల్లవాగు ప్రాజెక్టు 1965 ఫిబ్రవరి మధ్య కాలంవరకు చేపట్టలేకపోయినట్లు పబ్లిక్ వర్క్స్ శాఖమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి శ్రీ రామచంద్రరావుదేశపాండేకు తెలియజేశారు. ఇతర ప్రాజెక్టులనుంచి మట్టి త్రవ్వకం యంత్రాలు విడుదలచేసినప్పుడు వాటిని వినియోగించి ఈ ప్రాజెక్టు పని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయడానికి సంకల్పించినట్లు మంత్రి వెల్లడించారు.

సైప్ రైటింగ్ పరీక్షాఫలితాలు

(2 వ పేజీ తరువాయి)

517 19 21 22 27 28 31 34 35 36 41 42 44 45 57 59 61 63 64 67 68 69 81 600 05 08 10 11 13 14 16 18 20 23 33 53 54 56 58 65 68 69 72 73 75 76 78 81 85 91 706 12 19 24 26 27 49 50 51 59 60 61 64 66 71 72 73 76 78 80 93 94 96 98 801 07 08 09 11 12 15 16 17 19 22 23 24 27 35 36 39 41 44 45 48 50 52 71 81 82 901.

సికింద్రాబాద్ : 9025 29 30 34 42 71 80 86 89 97 99 102 12 13 37 38 40 42 44 45 48 49 53 77 78 80 81 83 84 85 88 89 92 94 95 214 16 18 29 30 31 32 33 36 39 41 47 53 58 60 61 62 64 70 71 73 (ఎ) 77 80 84 88 92 93 94 96 97 300 01 03 04 05 06 09 10 11 12 13 14 15 17 24 27 31 32 35 36 37 45 53 57 62 65 69 70 72 74 80 81 84 88 89 90 91 92 93 96 97 417 25 65

వరంగల్ : 9471 74 76 77 81 89 94 501 08 09 11 13 14 19 22 28 31 33 38 40 41 42 60 63 64 70 71 76 77 79 82 86 605 10 11 13 17 20 24 26 27 31 32 37 41 42 48 50 51 52 56 57 61 63 74 93 97 703 10 14 21 22

నిజామాబాద్ : 9733 34 36 38 47 51 55 58 59 60 71.

సైప్ రైటింగ్ హయ్యర్

కాకినాడ : 967 92 93 1010 15 31 116 17 27 29 32 33 34 37 47 49 66 69 72 74 75 89 90 91 1219 30 31 33 50 52 57 80 90 96 97 1311 24 25 44.

అమలాపురం : 1448 50 51 77 78 79.

రాజమండ్రి : 1566 82 42 83 750 56 58 64 1800 07 09 25 26 31 46 72.

ఏలూరు : 1944 2016 18 21 24 28 31 32 33 35 74 78 82 83 84 85 2115 47 60.

భీమవరం : 2217 82 89 92 2327

పాలకొల్లు : 2401 05 44 51 54 507 37 40 41 42 70 72 607 15.

తాడేపల్లిగూడెం : 2628 54 65 96.

తణుకు : 2721 91 2812 14 15 16 17 9786.

మచిలీపట్నం : 2889 928 29 32 38 41 42 43 64 66 67 82 85 3027 64 67 68 71 119 23 24 29 41 56 60 97 229 30 31 33 40 41 42 66 67.

విజయవాడ : 3494 95 542 53 83 90 608 15 62 716 21 31 71 73 813 14 45 46 56 74 75 933 41 82 83 86 4074 94 95 96 132 71.

గుంటూరు : 4241 42 43 44 50 97 307 48 56 59 62 63 86 88 413 81 84 519 21 45 46 49 51 631 759 66 68 78.

బాపట్ల : 4867 88 911 27 59 5000 04 09 18 26 37.

తెనాలి : 5078 99 115 20 21 67 68 207 23 45 59 61 65 69 314 17 20 22 25 27 41 55 58 65 66 71 76 418 21 55 57 64 69 84 85 88 89 97 501 02 04 70 71 85 618 20 22 31 33 44

నర్సారావుపేట : 5661 76 707 9805 08.

హైదరాబాద్: 7266 91 314 51 74 409 48 63 65 66 96 97 503 25 41 47 50 63 77 78 82 627 32 754 56 83 85 821 24 43 72 74 75 953 63 91 95 98 99 8003 44 46 52 83 84 110 13 72 76 78 80 81 85 86 87 88 219 21 24 37 38 44 46 78 80 81 82 325 41 411 12 50 51 52 61 95 96 97 506 07 08 629 32 40 41 48 732 36 39 42 43 85 91 862 73 97.

సికింద్రాబాద్ : 9117 30 57 60 62 75 76 200 01 03 04 45 320 400 05 06 10 13 15.

వరంగల్ : 9503 55 81 88 91 94 665 66 77.

నిజామాబాద్ : 9768 మాత్రమే.

తెలుగు సైప్‌రైటింగ్ లోయర్ గ్రేడ్

కాకినాడ : 1306 మాత్రం.

భీమవరం : 2275 76 96 301.

పాలకొల్లు : 2446 47 48 49 562 63 64.

మచిలీపట్నం : 3034 71 194 96 98.

విజయవాడ : 3665 815.

గుంటూరు : 4336 51 52 686 90.

తెనాలి : ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

తెలుగు సైప్‌రైటింగ్ హయ్యర్ గ్రేడ్

భీమవరం : 2277 95 300 02.

పాలకొల్లు : 2451 52 559 60.

మచిలీపట్నం : 2935 3065 73 3195 97 201.

విజయవాడ : 3944 మాత్రమే.

గుంటూరు : 4681 687.

అనంతపురం : 6469 మాత్రమే.

శాంతి పరిరక్షణకు సమైక్య కృషి

భారత, యుగోస్లావ్ ప్రధానుల విజ్ఞప్తి: ప్రస్తుత పరిస్థితిపట్ల ఉభయుల ఆందోళన

బెల్‌గ్రేడ్, జూలై 29 :

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో ప్రపంచ శాంతికి ఏర్పడిన ప్రమాదాలను గురించి భారత ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి, యుగోస్లావ్ ప్రధాని పీటర్ స్టాంబోలిక్ ఉభయులు హెచ్చరిక చేశారు.

శ్రీ శాస్త్రి గౌరవార్థం విస్తృత మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ, వియత్నామ్‌లో విదేశాల సైనిక జోక్యం, ఉత్తర వియత్నాంపై నిర్విరామంగా జరుగుతున్న బాంబుదాడులపట్ల శ్రీ స్టాంబోలిక్ తమ తీవ్ర ఆందోళనను వ్యక్తపరిచారు.

శాంతియుత సహజీవనానికి సమస్త, ఉభయ దేశాల స్వాతంత్ర్యంపట్ల పరస్పర గౌరవం, ఇతర దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదనే విశ్వాసం భారత, యుగోస్లావ్ దేశాల మైత్రికి ప్రాతిపదిక లని శ్రీ స్టాంబోలిక్ అన్నారు.

ఇదివరలో శ్రీ నెహ్రూ, అధ్యక్షుడు టిటోల మధ్యవున్న స్నేహం, అవగాహనలను ఆయన వివరించారు.

తమకు జరిగిన సత్కారానికి సమాధానం చెబుతూ, నిబంధ విధానం, శాంతియుత సహజీవన సూత్రాలవ్యాప్తికి శ్రీ నెహ్రూ చేసిన కృషికి శ్రీ శాస్త్రి జోహార్లు అర్పించారు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో తీవ్ర సంఘర్షణలు చెలరేగే ప్రమాదం ఉన్నదనీ, ఈ ముప్పును తప్పించడానికి సవ్యమైన దృక్పథంకల రాజనీతిజ్ఞులు అందరు కలసి కృషిచేయాలనీ శ్రీ శాస్త్రి అన్నారు.

శాంతిపరిరక్షణ సాధ్యమనే భారత్ దృఢంగా విశ్వసిస్తున్నదని ఆయన అన్నారు.

చైనాపై స్టాంబోలిక్ విమర్శ

భారత్‌పై దురాక్రమణ జరిపినందుకు చైనాను శ్రీ స్టాంబోలిక్ ఖండించారు.

శ్రీ స్టాంబోలిక్ ఇంకా యిలా అన్నారు:— సైనిక యుద్ధాలపైతం అఖిల మానవాళికి సర్వనాశకరమైన విస్తృతయుద్ధాలుగా పరిణమించవచ్చునని అందరికీ తెలుసు. పరిష్కరించ వివాదాలను ఆయుధబలంలో పరిష్కరించే యత్నాలను మేము ఖండిస్తున్నాము. అట్టి చర్యలద్వారా వివాదపరిష్కారం జరగకపోగా శాంతికి ముప్పు ఏర్పడుతుంది. అట్టి సంఘర్షణలను నివారించి, శాంతియుతంగా తమ వివాదాలను పరిష్కరించుకోవడం రాజకీయ రత్నల కర్తవ్యం. ఈ దృష్ట్యా, భారత్

(మిగతా 3 వ పేజీలో)

గొంతుగనొప్పి?

పెప్సీ

శీఘ్రముగా నివారణ నిచ్చును!

పెప్సీలిక్కల గొంతుగనొప్పి, జలుబులు, మరియు బ్రాంకైటిస్‌ను... శీఘ్రముగా గమనత వరకు నివారణ చేయును. ఇది పిల్లలకు కూడ సురక్షితమైనది.

అన్ని జనరల్ స్టోర్స్ మరియు కెమిస్టులవద్ద దొరుకును.

డిస్ట్రిబ్యూటర్లు.
మద్రాస్ స్టేట్‌కు మెసర్స్: మోతీ & కంపెనీ
పి. బి. బాక్సు నెం. 1902, మద్రాస్—1

లోలిటా

కాథరిడైన్

హెయిర్ టానిక్

* విశిష్టంగా విభిన్నమైనది.
* హుందాగా జుత్తును పెంచుతుంది.
* జుత్తు పట్టుకుచ్చులాగా మెత్తగావుండి వెంట్రుకలు పట్టు చేస్తుంది.
* ఏవమాత్రం జిడ్డు వుండదు.
* వెంట్రుకల పెరుగుదలను వృద్ధిచేయును.

అందంగా పెరుగుదలకు

14-5-6/2, ఆంధ్రరత్నరోడ్, హనుమాన్ పేట, గాంధీనగరం, విజయవాడ.

భారతదేశమంతటి నుండియు వచ్చిన అయాచితమైన యోగ్యతా పత్రములు ఇలా తెలుపుచున్నవి

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు పనుచిగుళ్ల బాధలను దంత క్షయమును నిలుపును

పనుచిగుళ్ల బాధలను, దంతక్షయమును నిలుపుటలో ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు యొక్క అద్భుతమైన ఫలితమును యువకులు, వృద్ధులుకూడ ప్రశంసించుచున్నారు.

ఈ యోగ్యతా పత్రములను బొంబాయి పేపర్స్ అండ్ కం., లిమిటెడ్ వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

వారు ఏమి చెప్పుచున్నారో చదవండి

"అది నాకు ఏమి మేలు చేసినదో స్వయంగా చూచినప్పటి నుండియు నా కుటుంబములో అందరూ ఇప్పుడు ఫోర్‌హన్స్‌నే వాడుచున్నారు. ఆరోజుకు ముందు నేను పళ్ల నొప్పులు, పనుచిగుళ్ల బాధలవల్ల ఎడతెగని అవస్థ పడ్డాను. ఇపుడు, ఫోర్‌హన్స్ వల్లనే నా పళ్లు తెల్లగాను, దృఢంగాను వున్నవి మరియు నా పనుచిగుళ్లు ఆరోగ్యవంతంగా నున్నవి. ఇప్పటికి కొన్ని సంవత్సరములనుంచి నాకు పనుకుళుపులు లేవు. ధన్యుడను! నేను మరియొక టూత్‌పేస్టును వాడుటకు కలలోనైనా తలంపెట్టను." జి. ఎస్. ఢిల్లీ.

నాకు ఆరుపళ్ళ శక్తి కలిగిన వయస్సు నుండియు ఫోర్‌హన్స్‌ను వాడుచున్నాను. నిజంగా, క్షమించాలి, దానిని రోజూ వాడుచున్నటువంటి నా తలిదండ్రులనుండి, వారసత్వంగా దాని దివ్యమైన సుగుణమును తెలుసుకున్నాను. మెరయుచుండే నా పళ్లను చూపుట నాకెంతో సరదా. ముఖ్యంగా ఎడతెగక, అనుగుణ్యంగా రోజూ ఫోర్‌హన్స్ వాడుచుండుట వల్లనే అవి అట్లున్నవని నొక్కి వక్కాణింపవచ్చు. జె. ఎస్. కలకత్తా

నా పళ్లు అన్ని కీటింపు కుందామని నేను నిశ్చయించుకున్నాను. కాని అవి ఎంతో మంచి పళ్లు. ఇప్పుడు మాత్రమే పాడయాయి. అప్పుడు ఫోర్‌హన్స్‌ను గురించి చదివాను. తక్షణము ఒక ట్యూబ్ కొని నా ఇష్టమైన రోజుకు మూడుసార్లు నేను నమ్మదగిన రుద్దుచుంటిని. త్వరలోనే, అవి గట్టిపడడం ప్రారంభించాయి. ఇప్పుడు, నేను ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును విధిమానుసారము వాడతాను. నా పెరిసే రెట్టల పళ్లను మీకు చూడవలయును. ఆర్. టి. బొంబాయి.

ఫోర్‌హన్స్ దంత వైద్యునిచే తయారు చేయబడిన టూత్‌పేస్టు

ఉచితం! "CORE OF THE TEETH AND GUMS" అనే రంగుల చిన్న పుస్తకం

దంత భద్రత గురించి చిన్న సచిత్ర పుస్తకము ఒక ప్రతి మీకు కావలసిన యెడల (తపాలా ఖర్చులు విమిత్రం) 10 న.పై. తపాలా బిళ్లలను పంపండి. డిపా. Z. 3, పేపర్స్ రెండెల్ ఎర్వయినరీ బ్యూరో. పోస్టు బ్యాగ్ నం. 10031, బొంబాయి.1.

పేరు.....

చిరునామా.....

.....

వంట చెరకు వాడకం పద్ధతులు: గ్రామాలకు కొత్త సమస్యలు

న్యూఢిల్లీ, జూలై 29:

1960-61లో దేశంలో వంటకు వాడాపు 100 మిలియన్ టన్నుల వంట చెరకు, 55 మిలియన్ టన్నుల పీడకిలను ఉపయోగించడం జరిగింది

ఈవిధంగా వంటచెరకును, పిడకలను వాడుతున్నందువల్ల గ్రామాలలో చెట్లు బాగా తరిగిపోతున్నాయి. భూమికి అవసరమైన ముఖ్యమైన ఎరువు లేకుండాపోతోంది. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా వాడకం కొనసాగేట్లయితే కలుగబోయే ఫలితాల గురించి ఉన్నతస్థాయి ఇంధనశక్తి దర్యాప్తు సంఘం తన నివేదికలో తీవ్ర ఆందోళనను వెలిబుచ్చింది.

వంటచెరకుస్థానే కిరోసిన్‌ను ఉపయోగించేటట్లయితే, దిగుమతులకు సంబంధించిన తీవ్రసమస్యలు ఉత్పన్నం కాగలవని కూడా ఆ నివేదికలో వుంది. కాబట్టి, ఈ సమస్యల వెదుర్కొనడానికి బొగ్గులను వాడాలని త్వరగా పెరిగే కలవృక్షాలను ఎక్కువగా నాటాలని ఈ సంఘం సిఫారసు చేసింది.

1980—81 నాటికి దేశంలో అన్ని రకాల మార్గాలనుంచి—బొగ్గు, మాన, విద్యుచ్ఛక్తి—ఇంధనశక్తికి గిరాకీ 857 మిలియన్ టన్నులవరకూ వుండగలదు. ఇది 1960—61 నాటికంటే మూడున్నర రెట్లు ఎక్కువ.

భారతదేశంలోని పరిస్థితుల కనుగుణంగా తమ అవసరాలకు పొదుపుగా ఇంధనశక్తిని ప్రజలు వాడుకోవాలని ఈ సంఘం నివేదికలో వుంది. సంతృప్తికరమైన జాతీయ ఇంధన శక్తి విధానం ఒకటి కావాలని కూడా ఈ నివేదిక కోరింది.

ఈ ఉన్నతస్థాయి సంఘాన్ని చాలామంది అంతర్జాతీయ నిపుణులతో 1963 లో ఏర్పాటుచేయడం జరిగింది. 1961—81 మధ్యగల 20 సంవత్సరాల కాలంలో దేశంలోని వివిధరంగాలలో ఇంధనశక్తి వినియోగం ఎంత వుండగలదనే విషయాన్నిగూర్చి ఈ సంఘం పరిశీలన జరిపి 450 పుటలుగల ఒక నివేదికను తయారుచేసింది.

ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఆర్థికాభివృద్ధిరేటు ఇంధనశక్తి వనరులు సరిపోయినంతగా వున్నాయికాని, అత్యధికంగా లేవు. బొగ్గును ఉపయోగించడానికి అందులో ఎక్కువపాలు బూడిద వుండడంవల్ల చిక్కు ఏర్పడుతోంది.

దేశంలోని బొగ్గుగనులనుగూర్చి ఈ నివేదిక ప్రస్తావిస్తూ, ఆర్థికాభివృద్ధికి పథకాలను రచించేటప్పుడు దేశంలో ఇంధనం సరఫరాల పరిస్థితులను దృష్టిలో వుంచుకొనడం ముఖ్యమని చెప్పింది.

పైవేటురంగంలోవున్న పాతగనులలో ఉత్పత్తి చాలా తక్కువగా వున్నందువల్ల బొగ్గు పరిశ్రమ భవిష్యత్తు బొగ్గుగనుల సమర్థతపైన ఆధారపడివుంది.

దేశంలో 1975—76 నాటికి ఏడాదికి 40 మిలియన్ టన్నులమేరకు కావలసి వుంటుంది. 7 శాతం అభివృద్ధి ప్రకారం లెక్కవేస్తే 1980—81 నాటికి 65 మిలియన్‌టన్నుల మేరకు కావాల్సి వుంటుందని ఈ సంఘం అంచనావేసింది. ఇందులో దాదాపు మూడు వంతుల దిగుమతి చేసుకోవలసి రావచ్చు. భారత్‌కనుక అమెరికా లేదా యూరోప్‌లోని కొన్ని దేశాలలోని ఇంధన శక్తి విధానాలను అనుసరించినట్లయితే, ఎక్కువగా దిగుమతిఅయ్యే ఇంధనాలపై ఆధారపడవలసివస్తుందని ఈ సంఘం హెచ్చరించింది.

భారతదేశ భవిష్యత్తులో గాసోలిన్,నఫ్తాలు ఎక్కువగా వుండవచ్చు. కాబట్టి ఈ రెండింటి వాడకాన్ని హెచ్చుచేసేందుకువీలుగా, ప్రస్తుత వస్త్రవిధానాన్ని మార్చారి. ప్రస్తుత వస్త్ర విధానం గాసోలిన్ వాడకాన్ని ప్రోత్సహించకుండా డీజిల్ ఆయిల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోంది. కాబట్టి జాతిప్రయోజనాల దృష్ట్యా అన్నిరకాల రవాణాకు గాసోలిన్ వాడకాన్ని హెచ్చుచేయాలి. నఫ్తాను ఎరువులు, పెట్రో—రసాయన పరిశ్రమలలో వినియోగించాలని ఈ సంఘం సూచించింది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డుకు అధ్యక్షులుగా శ్రీ ఎ.వి. భానోజీరావును సరళ నియమించారు. 18—6—65 నుండి ఒక సంవత్సరం ఆయన ఈ పదవిలో ఉంటారు.

భారతీయుల సేవయే ధ్యేయముగాగల
మైసూరు ఇంప్లిమెంట్స్ ఫ్యాక్టరీ, (మైసూరు ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ)
తాము ముఖ్యముగా తయారుచేయునవి
(పిక్ యాక్సెస్, స్లెడ్జ్ హామర్స్, క్రోబార్స్)
* ధరలు తగ్గింపు *
ప్రకటన చేయుటకు మిక్కిలి సంతసించుచున్నాము.
వివరములకు: జనరల్ మేనేజర్
మైసూర్ ఇంప్లిమెంట్స్ ఫ్యాక్టరీ,
పోస్టు, (మైసూర్ స్టేట్)





Printed and Published for Nageswara Rao Estates (Private)Ltd. by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad, Phone; Vijayawada: 2667 & 2660.